


## భారత్‌లో స్టార్‌లింక్ సేవలు.. కీలక ముందడుగు

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -64 శుక్రవారం 9 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# కేంద్రం చర్యలకు ఏకగ్రీవంగా మద్దతు

## ముగిసిన అఖిలపక్ష సమావేశం

- వివరాలు వెల్లడించిన రాజనాథ్ సింగ్
- భారత్ భూభాగం నుంచే దాడులు
- భారత్ గగనతలం నుంచి రాఫెల్ విమానాల ద్వారా మిస్సైల్స్ ప్రయోగం
- మొత్తం తొమ్మిది క్యాంపులు ధ్వంసం
- 100 మందికిపైగా ఉగ్రవాదులు హతం
- 200 మందికి పైగా గాయాలు
- త్రివిధ దళాలను అభినందించిన అఖిల పక్ష నేతలు



**న్యూ ఢిల్లీ -** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేంద్రం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయి.. ఉగ్రవాద పోరులో మోదీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న అన్ని పార్టీలు ప్రకటించాయి..

మిగతా 2లో



# భీకర యుద్ధం

- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్
- పోరులకు జాతీయ జెండాతో అంత్యక్రియలు చేస్తారా
- శవపేటికలపై పాక్ జెండాలు కప్పడంలో అర్థం ఏమిటో
- పాకిస్థాన్‌లో ఇలాంటి ఆచారం ఉందేమో
- ఉగ్రవాదులు లక్ష్యంగానే భారత్ దాడులు
- గతంలో దాడులకు సంబంధించిన వివరాలు ఎన్నో ఇచ్చాం
- పాక్ దేనికి సరైన సమాధానం ఇవ్వలేక పోయింది
- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ
## లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం




భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి.

మిగతా 2లో



## ఆపరేషన్ సిందూర్‌పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కీలక ప్రకటన

- ఆపరేషన్ సిందూర్‌పై దుష్ప్రచారంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక
- తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న సైబర్ సెక్యూరిటీ
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం చేపట్టిన చర్య 'ఆపరేషన్ సిందూర్'
- నకిలీ వార్తలు, పోస్టులపై కఠిన చర్యలని స్పష్టం

# భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

- ఉగ్రవాదాన్ని ఎగదోస్తే..మీకు నూకలు చెల్లినట్లే
- సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్

హైదరాబాద్, **మే8(జర్నలిస్ట్ వార్త):** ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు- పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు- ఆయన వివరించారు.




## మందుపాతర పేలుడు... ముగ్గురు పోలీసుల మృతి!

- ములుగు జిల్లా వాజేడులో మందుపాతర పేలుడు ఘటన
- మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా దుర్ఘటన
- కర్రెగుట్టల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అడవుల్లో గాలింపు



మిగతా 2లో

ములుగు **మే8(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో ముగ్గురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు..

# హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్



2లో

# ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్

- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదరరాజనరసింహ
- వరంగల్‌లో రూ.37కోట్లతో రీజినల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు
- ఖమ్మం జిల్లా పర్యటనలో ప్రకటన



6లో

# భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

(మొదటి పేజి తరువాయి)
భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినపుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు- పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ- సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు- మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# కేంద్రం చర్యలకు ఏకగ్రీవంగా మద్దతు

**న్యూఢిల్లీ,మే8(జర్నలిస్ట్ వార్త):**
ఆపరేషన్ సిందూర్ గురించి అన్ని రాజకీయ పార్టీలకు వివరించడానికి కేంద్రం గురువారం ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఉదయం 11 గంటలకు రాజ్‌నాథ్ అధ్యక్షతన అన్ని పార్టీల నేతలు సమావేశం అయ్యారు. ఈ సమావేశం రెండు గంటల పాటు సాగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, జై శంకర్, కిరణ్ రిజిజు సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్ నుంచి సందీప్ బందోపాధ్యాయ, డీఎంకేకు చెందిన టీఆర్ బాలు సమావేశంలో పాల్గొన్నారు.

ఇతర ప్రతిపక్ష నాయకులలో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్, ఆప్‌కు చెందిన సంజయ్ సింగ్, శివసేన (యూబీటీ)కి చెందిన సంజయ్ రౌత్, ఎన్‌సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సులే, బీజేడీకి చెందిన సస్మిత్ పాత్రా, సీపీఐ(ఎం)కి చెందిన జాన్ బ్రిట్టాస్ ఉన్నారు. ఈ సమావేశంలో పాక్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వివరాలను రక్షణ మంత్రి పంచుకున్నారు.

**తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం**

ఈ సమావేశంలో రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ మాట్లాడుతూ, త్రివిధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరించారు. ముందుగా నిర్దేశించిన తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై మన దళాలు మెరుపు దాడి చేశాయన్నారు.. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం నేలమట్టం చేసిందన్నారు. పక్కా సమాచారంతో, అత్యంత కచ్చితత్వంతో ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశామన్నారు. పాక్ మిలటరీ స్థావరాల జోలికి వెళ్లలేదని తెలిపారు. సైనిక శిబిరాలపై దాడి చేస్తే యుద్ధానికి దారితీస్తుందనే ఉద్దేశంతో కేవలం ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని మెరుపుదాడులు జరిపినట్లు వివరించారు రాజ్ నాథ్. ఈ ఆపరేషన్ మొత్తం భారత సరిహద్దుల నుంచే నిర్వహించినట్లు తెలిపాయి.

భారత సైన్యం ఈ ఆపరేషన్‌ను భారత గగనతలం నుంచే నిర్వహించిందని , పాక్ భూభాగంలో అడుగుపెట్టలేదని చెప్పారు. సరిహద్దు నుంచి వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నాయి. ఇందుకోసం రాఫెల్ యుద్ధ విమానాలతో పాటు స్కాల్ఫ్ క్రూయిజ్ మిసైల్స్, ఖచ్చితత్వంతో కూడిన గైడెడ్ బాంబులు, హరోప్ కామికేజ్ డ్రోన్‌ల వంటి అధునాతన ఆయుధాలను ఉపయోగించినట్లు వివరించారు. వాటితో ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా నేలమట్టం చేసినట్లు వెల్లడించారు. .

**100 మందికి పైగా హతం**

ఆధునిక యుద్ధ విమానాలు క్షిపణులు ప్రయోగించి తొమ్మిది కీలక ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేశామన్నారు.. ఇప్పటి వరకు అందిన సమాచారం 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని, రెండు వందల మందికి పైగా గాయపడ్డారని తెలిపారు.. కేవలం తమ దాడులు ఉగ్రవాద క్యాంపులకే పరిమితం చేశామన్నారు.. పాక్ ఆర్మీ పోస్ట్ లకు గాని, సామాన్య ప్రజలకు గాని ఎటువంటి నష్టం కలుగకుండా మన దళాలు తమకు అప్పగించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేశాయన్నారు.. ఈ దాడులకు సంబందించిన వీడియోలను, ఫోటోలను ఈ సమావేశంలో ప్రదర్శించారు. కాగా, ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న త్రివిద దళాలకు అఖిలపక్ష నేతలు అభినందనలు తెలిపారు.

# పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

**హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే**

**చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు**

**హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సీఎం రేవంత్**

హైదరాబాద్, **మే8(జర్నలిస్ట్ వార్త):**

హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రమణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళు తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు హైడ్రా ఇలాగే ముందుకు వెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ జి. విజయలక్ష్మితోపాటు- పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మిర్చి రైతులకు అండగా తెలంగాణలోనూ మార్కెట్ జోక్యం: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, **మే 8 జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** తెలంగాణ మిర్చి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో నాలుగో వంతు మిర్చి పంటకు మార్కెట్ జోక్యం పథకాన్ని వర్తింపచేయనున్నట్లు ప్రకటించారు. ఆ పథకంలో భాగంగా మిర్చి ధరను రూ. 10,374 గా నిర్ధారించినట్లు తెలిపారు. ఆ ధర కంటే మార్కెట్ ధర ఎంత తక్కువైతే అంత మొత్తాన్ని మొదట రాష్ట్రప్రభుత్వం రైతులకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తుందని తెలిపారు. ఈ విషయంపై తాను గత నెల 4న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాయగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మిర్చిని పండించేందుకు అయిన ఖర్చు కంటే మార్కెట్ ధర తక్కువగ ఉన్నప్పుడు ఈ పథకం ద్వారా రైతులను లబ్ది చేకూరుతుందని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కీలక ప్రకటన

**ఆపరేషన్ సిందూర్'పై దుష్ప్రచారంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక**

**తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న సైబర్ సెక్యూరిటీ**

**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం చేపట్టిన చర్య 'ఆపరేషన్ సిందూర్'**

**నకిలీ వార్తలు, పోస్టులపై కఠిన చర్యలని స్పష్టం**

హైదరాబాద్,**మే8(జర్నలిస్ట్ వార్త):**
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి సామాజిక మాధ్యమాలలో అసత్య వార్తలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఆపరేషన్‌కు సంబంధించి ఎలాంటి నకిలీ సమాచారాన్ని గానీ, తప్పుడు ప్రచారాలను గానీ వ్యాప్తి చేయవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సామాజిక మాధ్యమంలో అనధికారిక వార్తలు, అవాస్తవాలను పోస్టు చేసినా లేదా షేర్ చేసినా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపింది. సామాజిక మాధ్యమాలపై నిరంతర నిఘా ఉంచినట్లు వెల్లడించింది. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్ధారణ లేని వార్తలను నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని సూచించింది. అంతేకాకుండా, 'ఆపరేషన్ సిందూర్' గురించి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్న వారి వివరాలు తెలిస్తే, తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరింది. అలాంటి సందేశాలు లేదా పోస్టులకు సంబంధించిన సమాచారాన్ని 8712672222 అనే వాట్సప్ నంబర్‌కు పంపించడం ద్వారా తెలియజేయవచ్చని సైబర్ సెక్యూరిటీ బ్యూరో సూచించింది.

# ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు సైన్యం గుణపాఠం

**మాజీ సైనికుడిగా... ఆపరేషన్ సిందూర్‌పై ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్,**మే8(జర్నలిస్ట్ వార్త):**
పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భారత సాయుధ బలగాలు పాకిస్థాన్‌కు తగిన రీతిలో బుద్ధి చెప్పాయని ఆయన అన్నారు. మాజీ సైనికుడిగా, భారత సైన్యం ప్రదర్శించిన పరాక్రమానికి అభినందనలు తెలియజేస్తున్నట్టు వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌లో ఇటీవల భారతీయ పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రమూకలు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ దాడులను ప్రపంచ దేశాలు ఖండించగా, పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. దీనికి అనుగుణంగా, భారత త్రివిధ దళాలు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరిట దాడులు నిర్వహించి, విజయవంతంగా లక్ష్యాలను ఛేదించాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, కోదాడ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, నిర్వాహకులను అభినందించారు.

# భీకర యుద్ధం

న్యూఢిల్లీ, **మే8(జర్నలిస్ట్ వార్త):**
చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదాంపూర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడింది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలావుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల్లో కేవలం ఉగ్రవాదులను మాత్రమే హతమార్చినట్లు- విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పౌరులు చనిపోయారన్న పాకిస్థాన్ ఆరోపణలను ఆయన ఖండించారు. భారత సైనిక దాడుల్లో మరణించిన ముగ్గురు ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు హాజరైన చిత్రాన్ని విక్రమ్ మిస్రీ ప్రదర్శించారు. శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి ప్రభుత్వ లాంఛనాలతో పౌరులకు అంత్యక్రియలు నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. మే 7న భారత్ జరిపిన సైనిక దాడులన్నీ జాగ్రత్తగా ఎంచుకున్న ఉగ్రవాద మౌలిక సదుపాయాలు, ఉగ్రవాద లక్ష్యాలపైనే అని విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు. 'ఈ దాడుల్లో ఎవరైనా పౌరులు చనిపోతే, ఈ చిత్రం మీ అందరికీ ఎలాంటి సందేశాన్ని పంపుతుందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇది అడగాల్సిన ప్రశ్న. పౌరుల అంత్యక్రియల్లో శవపేటికలపై పాకిస్థాన్ జెండాలు కప్పి, ప్రభుత్వ గౌరవం ఇవ్వడం కూడా వింతగా ఉంది. హతమైన వ్యక్తులు ఉగ్రవాదులే. అలాంటి ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు బహుశా పాకిస్థాన్‌లో ఒక ఆచారం కావచ్చు. ఇది మాకు పెద్దగా అర్థం కాలేదు' అని అన్నారు. అలాగే మతపరమైన ప్రదేశాలపై భారత్ దాడి చేసిందన్న పాకిస్థాన్ ఆరోపణలను కూడా విక్రమ్ మిస్రి ఖండించారు. ఇది పూర్తిగా అబద్ధమని అన్నారు. కేవలం ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు సాగాయని అన్నారు. ఇకపోతే పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామన్నారు. ఈ పాక్ సైన్యం కాల్పుల్లో 16 మంది మృతి చెందినట్లు తెలిపారు. పహల్గామ్ దాడులకు పాల్పడింది తామేనని ఆర్‌టిఎ ప్రకటించిందని, అది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ అని తెలిపారు. అయితే, అంతర్జాతీయ సమాజానికి పాక్ తప్పుడు సమాచారం ఇస్తోందన్నారు. ఉగ్రవాదులతో తమక సంబంధాలు లేవని పాక్ బుకాయిస్తోందన్నారు. పాక్‌లో టెర్రరిస్టులు లేరని ఆ దేశ మంత్రి నిస్సిగ్గుగా చెబుతున్నారని.. అనేక దాడుల్లో పాక్ ప్రమేయం ఉందని చాలా సార్లు రుజువైందని వివరించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నదే పాకిస్తాన్ అన్నారు.

# ముగ్గురు పోలీసుల మృతి!

(మొదటి పేజి తరువాయి)మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్‌కల్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ అక్కడికక్కడే మృతిచెందారు. అనంతరం మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్‌కు బుల్లెట్ గాయమైనట్టు తెలిసింది. పోలీసుల మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. గాయపడ్డ ఎస్సైను హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. కానిస్టేబుళ్ల



మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం పోలీస్ హెడ్‌క్వార్టర్‌కు తరలించారు. గురువారం సాయంత్రం హనుమకొండ అప్పటికే అక్కడికి చేరుకున్న డీజీపీ

జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. మరణించిన కమాండోల కుటుంబాలకు అండగా ఉంటామని డీజీపీ ప్రకటించారు. కాగా మందుపాతరపేలిన తర్వాత మావోయిస్టులు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని, 8మంది మావోయిస్టులు మృతిచెందారని.. వీరిలో మావోయిస్టుపార్టీ అగ్రనేతలు చంద్రన్న, బండిప్రకాశ్ ఉన్నట్టు ప్రచారం జరిగింది. దీన్ని పోలీసులు ధ్రువీకరించలేదు. బండి ప్రకాశ్(60) అలియాస్ క్రాంతి అలియాస్ ప్రభాత్‌ది మంచిర్యాల జిల్లా మందమర్రి.

# సకాలంలో ధాన్యం తూకం వేయాలి

### - రైస్ మిల్లులకు తరలించాలి: హనుమకొండ కలెక్టర్



**హనుమకొండ/మే 8(జర్నలిస్ట్ వార్త):** రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం వేయాలి, నిర్ణీత రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. వారి వెంట ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఎఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య






**హనుమకొండ/మే 8(జర్నలిస్ట్ వార్త):** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడికూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూ భారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్, గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ.వి.ఎం గిడ్డంగి వద్ద పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**హనుమకొండ/మే 8(జర్నలిస్ట్ వార్త):** త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం ఈ.వి.ఎం గిడ్డంగిని తనిఖీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరియాడికల్ తనిఖీ నివేదిక సందర్భంగా ఎనుమాముల మార్కెట్ ప్రాంగణంలో గల ఈ.వి.ఎం గిడ్డంగులను పరిశీలించారు. అనంతరం సమయపాలన, రిజిస్టర్లను కలెక్టర్ తణిఖీ చేసారు. ఈ.వి.ఎం గిడ్డంగుల వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సి.సి.టీ.వి కెమెరాల ద్వారా పరిశీలిస్తూ ఉండాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ సూచించారు. వారి వెంట కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 9వ, రోజుకు చేరుకున్న భద్రకాళీ భద్రేశ్వరుల

# కళ్యాణ మహెూత్సవ వేడుకలు







**వరంగల్/మే 8(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం 9వ, రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసి, చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం చతురస్తసేవ, సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహన సేవ) పై అమ్మవారిని ఊరేగించారు. అమ్మవారికి బలి ఉత్సవం జరిపిన పిమ్మట చతురస్తసేవ వైభవంగా నిర్వహించారు. సాయంకాలం సర్వభూపాల వాహనసేవ కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ఉభయదాతలుగా తెలంగాణా రాష్ట్ర కుమ్మరి కులసంఘం వారు వ్యవహరించారు. హైదరాబాదు వాస్తవ్యులు ఆమంచి నాగపరిమళ-శ్రీనివాస రావు దంపతుల ఆధ్వర్యంలో అనేకమంది కుమ్మరి కుల పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజాద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళ తాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరుపబడిన తర్వాత హెూమం చేశారు. ఆ తర్వాత అమ్మవారికి చతురస్తసేవ నిర్వహించారు. సాయంకాలం విమానక సేవ (సర్వభూపాల వాహనసేవ) వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు తెలంగాణా రాష్ట్ర కుమ్మరి సంఘం వారు పూజాదికములు నిర్వహింపజేయడంతో పాటు దాదాపు 1500 మందికి మహాన్నదానం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి సంఘం ప్రముఖులలో ఆమంచి రాజ్ ప్రదీప్-అనసూయ, ఆమంచి అనిల్ కార్తీక్-రాజేశ్వరి, ఆమంచి ధర్మరాజు-వందన, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవునూరి రాంమూర్తి ప్రజాపతి, జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్, నాంపల్లి శ్రీనివాస్, ఇద్దగిరి రమేష్ మూర్తి, ఆవునూరి కుమారస్వామి, పాలడుగుల నాగరాజు, డా: రాజ్ గోపాల్, సముద్రాల వెంకన్న, బాయికాడి కుమారస్వామి తదితరులతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి కుమ్మరి కుల సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## ఆర్ ఏఎంపిలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు

# దరఖాస్తుల స్వీకరణ

**హనుమకొండ/మే 8(జర్నలిస్ట్ వార్త):** ఆర్ ఏఎంపిలో (RAMP) మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ధరఖాస్తూ స్వీకరిస్తునట్లు ఈ నెల 10వ, తారీకు లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సంధర్బంగా ( Raising అండ్ Accelerating of MSME performance% ) అనేది ప్రపంచ బ్యాంక్ మద్దతుటో కూడిన ఒక కేంద్ర ప్రభుత్వ పథకం, ఇది ఏంఎస్ఏంఇ ( సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు) రంగం యొక్క పని తీరును మెరుగుపరిచేందుకు, వేగవంతం చేసేందుకు ఉద్దేషించబడినది. ఈ పథకం ద్వారా ఏంఎస్ఏంఇలు మార్కెట్, ఫైనాన్స్, టెక్నాలజిఅప్ గ్రేడేషన్ ప్రాముఖ్యతను పొందడానికి సహాయపడుతుంది. ఈ స్కీమ్ మన రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంస్థ అభివృద్ధి కేంద్రం (ఈడీసి) ఏర్పాటు చేసి, అందులో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సంస్థ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 66 ప్రతి జిల్లాకు 2 మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల చొప్పున పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి ఏప్రిల్ 11న నోటిఫికేషన్ జారీ చేశారు. ధరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 10వ, తారికు వరకు అవకాశం ఉందని తెలియజేస్తున్నారు. పూర్తి వివరాల కొరకు NI MSME అధికారిక వెబ్ సైట్ **www.nimsme.gov.in** ను సందర్శించగలరు. అర్హులైన అబ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.



## జాతీయ సమావేశంలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





**హైదరాబాద్/మే 8(జర్నలిస్ట్ వార్త):** సహకార సంస్థల మధ్య భాగస్వామ్య సేవలు, సహకారంపై జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డ్) ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని నేషనల్ బ్యాంక్ స్టాఫ్ కాలేజీలో గురువారం నిర్వహించిన జాతీయ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు నాబార్డ్ జాతీయ చైర్మన్ కేవీ షాజీని మర్యాదపూర్వకంగా కలిశారు. సహకార సంఘాల బలోపేతంపై, సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలైన పాక్స్ కంప్యూటరేజేషన్, పాక్స్, కార్పొరేషన్ గవర్నెన్స్, టెక్నాలజీ అడాప్షన్ పై వారితో చర్చించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎఫ్.ఎస్.సి.ఓ.బి చైర్మన్ కొండూరు రవీందర్ రావు, టీజీ క్యాబ్ ఎండీ వై. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన గ్రేహౌండ్స్ పోలీసుల మృతదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు, వరంగల్ మేయర్



**హనుమకొండ/మే 8(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ - చతిస్గడ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ల్యాండ్ మ్యాక్స్ పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ గ్రేహౌండ్స్ కానిస్టేబులు మృతి చెందారు. బుధవారం వారి మృతదేహాలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పూలమాల వేసి, నివాళులర్పించి, అమరులైన పోలీస్ కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇదే దాడిలో వరంగల్ నగరం పైడిపల్లి గ్రామానికి చెందిన గ్రేహౌండ్స్ ఆర్ఎస్ఐ రణధీర్ తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యేలు వైద్యులకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితుల పట్ల వివరాలు అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరామర్శలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- ధాన్యం కొనుగోళ్లలో సర్కారు విఫలం
- సీఎం రేవంత్‌రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు
- తక్షణమే తొందరగా ధాన్యం కొనుగోలు చేయకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పర్వతగిరి/మే8(జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలనీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో తన ఇంటి ఆవరణలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన మండల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట పడిన ప్రతి కార్యకర్తలకు తగిన గుర్తుంపు ఉంటుందన్నారు. కార్యకర్తల కష్ట సుఖల్లో పలుపంచుకుంటూ నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. కార్యకర్తలు కష్ట పడి పని చేయాలని కోరారు. నేడు రాష్ట్రంలో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనేదికులేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. హైదరాబాద్‌లో కూర్చొని అందాల పోటీలపై రేవంత్‌రెడ్డి సమీక్షలు చేస్తున్నాడని, అన్నదాతల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడటం అంటే సీఎంగా ఫెయిల్ అయ్యారనే అర్థమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో లేదన్నారు.రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు తగ్గించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో కరోనా వచ్చినా, నోట్ల రద్దు అయినా ఏరోజు కూడా రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ధాన్యం కొనుగోలులో ఎన్నడూ ఇంత ఆలస్యం జరగలేదని, కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం రైతుల నుంచి తరుగు పేరుతో 5కేజీల ధాన్యం కట్ చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో పర్వతగిరి మండల ఇంచార్జి చింతల యాదగిరి మాజీ కార్పొరేటర్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పర్వతగిరి సొసైటీ అధ్యక్షులు మనోజ్ కుమార్, చింతపట్ల సోమేశ్వర్ రావు మాజీ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు, చిన్నపాక శ్రీనివాస్ మాజీ రైతు బంధు మండల అధ్యక్షులు, మాడుగుల రాజు మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్,గటిక కొల్లూరు వెంకటేశ్వర్లు,మహేష్, చింతల శ్రీనివాస్, దర్శోజు దేవేందర్, మట్టపెల్లి మాధవరావు, డబ్బేట యాలాద్రి, నరేష్, జంగిలి బాబు, మసాని వెంకట్ మహిళ అధ్యక్షురాలు బరిగేలా విజయ, రాపాక శేఖర్, రంగు కుమార్, రాపాక మధు, సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాష్కర్, తదితరులు పాలుగోన్నారు.

## సరస్వతీ పుష్కరాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఐ జి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్పీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి/మే8(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే కాళేశ్వరం సరస్వతీపుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ ఎస్ .చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు,పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను ఐజి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి భక్తులు హాజరువుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐ జి గారికి దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేయర్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**పర్వతగిరి/మే8(జర్నలిస్ట్ వార్త):**
సర్వేయర్ శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమి సంబంధిత సేవలను, సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన భూభారతిని తీసుకువచ్చింది. రెవెన్యూ పరిపాలనకు సహాయం చేయడానికి సర్వే మరియు భూమి రికార్డుల విభాగం రాష్ట్రంలోని దాదాపు 5000 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. ఈ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి జిల్లాల్లో నియమించనున్నారు. సర్వే, భూమి రికార్డుల శాఖ ఇప్పటికే వార్తాపత్రికలలో నోటిఫికేషన్ ప్రచురించింది మరియు 05.05.2025 నుండి 17.05.2025 వరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులను కూడా స్వీకరిస్తోంది. ఆ తదుపరి తేదీ:26.05.2025 నుండి 26.07.2025 వరకు శిక్షణ పూర్తి అవుతుంది. విద్యార్హతలు: ఇంటర్ లో గణితంలో 60% మార్కులు సాధించినవారు, ఐ.టీ.ఐ డ్రాఫ్ట్స్ మెన్(సివిల్), డిప్లమా(సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

## సింగపూర్ కంపెనీతో మిస్ట్ కళాశాల ఎంఓయూ

**సత్తుపల్లి/మే8(జర్నలిస్ట్ వార్త):**



హేమోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సింగపూర్ కంపెనీతో మిస్టు అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల కు ఎం ఓ యూ ఒప్పందం గురువారం నాడు జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు.ఈ ఒప్పందం ద్వారా రెండు సంవత్సరాల కాలవ్యవధిలో (2025 - 2027) బీటెక్ సిఎస్సి, సిఎస్ఎం విద్యార్థులకు వివిధ రకాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాముల ద్వారా ఇంటర్నేషనల్ ఇంటెర్న్షిప్స్, ప్లేస్మెంట్స్ పొందడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.ఈ హేమోటిక్ కంపెనీ ద్వారా పైతాన్ డెవలప్మెంట్,మిషన్ లెర్నింగ్ మరియు ఏఐ యాప్ డెవలప్మెంట్ కోర్సులను విద్యార్థులకు శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతుంది.ఈ ఎం ఓ యు ఒప్పందం సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోకుండా తమ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన తరగతి గది బోధనతో పాటు అదనపు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను నేర్పించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు త్వరగా పొందవచ్చు అన్నారు.ఈ ఎం ఓ యు ఒప్పందంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు,చైర్మన్ శ్రీ కంచర్ల సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఏ బి శ్రీనివాస్ రావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ,ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, సిఎస్సి విభాగం అధిపతి శ్రీ పి మారేశ్వర రావు , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టి రాఘవ రాజు, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ట్రాక్టర్ యూనియన్



**వర్ధన్నపేట/మే 8(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కట్రియాల గ్రామానికి చెందిన ఇటికల రవి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందారు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో భాగంగా గురువారం ట్రాక్టర్ యూనియన్ వారు బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భూక్య గణేష్, ఎండీ అక్బర్, మహేష్, చిట్టి స్వామి, ప్రశాంత్, అజీమ్, రాజు, సంపత్, శ్రీకాంత్, గుడి కందుల రాజు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఏసీపీ గా సారంగపాణి.

### రహీమ్ హైదరాబాద్ బదిలీ .



**వైరా/మే8(జర్నలిస్ట్ వార్త):** టీజీపీఏలో పనిచేస్తున్న డీఎస్పీ శ్రీ ఎస్. శరంగపాణిని ఖమ్మం జిల్లాలోని వైరా ఏసీపీ కార్యాలయంలో గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదే విధంగా వైరా (ఖమ్మం) ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎం.ఎ. రహీమ్‌ను హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఈ బదిలీలను పరిపాలనా అవసరాల నిమిత్తమే తీసుకున్నదిగా పేర్కొంటూ, సంబంధిత అధికారులకు వెంటనే అప్పగింతలు పూర్తిచేసి కొత్త పోస్టింగులకు హాజరుకావాలని ఆదేశించారు. అలాగే, నియామకమైన స్థలాల్లో రిపోర్ట్ చేసిన తేదీని తెలియజేయాలని కూడా పేర్కొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క**
**-జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సి.ఎం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**





**ఖమ్మం/మే8(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కి వినతిపత్రం అందజేశారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణిందర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి/మే8(జర్నలిస్ట్ వార్త):** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక మరియు తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్**





**భూపాలపల్లి/మే8(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ గారు ప్రత్యేక చొరవతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, మరియు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు, ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే మంచిదన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటు%శీ%బ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు, నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం నగేష్ శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 1098 సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి

**- అత్యవసర పరిస్థితిలో ప్రజలు వినియోగించుకోవాలి - బాలరక్షాభవన్ చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు**




**వరంగల్/మే 8(జర్నలిస్ట్ వార్త):** బాలరాక్షభవన్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు, బాల్య వివాహాలు, బాలలరక్షణ చట్టాలపై సఖి సెంటర్ సేవలు, మహిళ హక్కుల చట్టాలపై, అవగాహణ కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం హార్జాతండా గ్రామంలో ప్రగతి మండల సమైక్య సమావేశం ఏర్పాటు చేశారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్ 181, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ సుష్మ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి శ్వేత ఔట్ రీచ్ వర్కర్, సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల మాట్లాడుతూ 1098 సేవలు 24/7 సర్వీస్ అందిస్తుందని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ గురించి, బాల్య వివాహాలు, బాల కార్మికులు ఫోక్సో యాక్ట్, చైల్డ్ లేబర్ యాక్ట్, తప్పిపోయిన పిల్లలు మానవ అక్రమ రవాణా, ప్రేమ వివాహాలు, తల్లి తండ్రి వదిలిసిన పిల్లలు, బిక్షాటన చేస్తున్న పిల్లలు, పిల్లల్ని రెస్క్యూ చేసే వారికీ ఎడ్యుకేషన్ అండ్ షెల్టర్ అందిస్తామని వివరించారు. శ్వేత స్పాన్సర్ షిప్ అండ్ వీసీపీసీ ఫార్మషన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, డీసీపియు సేవల పట్ల అవగాహణ చేశారు. మహిళల శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ అధ్వర్యంలో పైన తెలిపిన విభాగాలు పని చేస్తాయని పేర్కొన్నారు. మహిళలకు, పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ, భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని అన్నారు. సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల మహిళలకు మహిళ హెల్ప్ లైన్ 181 తద్వారా బాధిత మహిళలకు, పిల్లలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయం, న్యాయ సహాయం, వైద్య సహాయం, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181కి, పిల్లలు 1098 కి ఫోన్ సహాయం ద్వారా సమాచారం ఇస్తే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకి సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి కాల్ చేయాలని తెలిపారు. ఇలాంటివి ఏమైనా గ్రామాల్లో వారి పరిధిలో పనిచేస్తున్న క్రమంలో ఎవరైనా మహిళలు, పిల్లలు ఇబ్బందులకు గురైనట్లయితే వారి దృష్టికి తీసుకురావాల్సిందిగా మండల సమైక్య మీటింగ్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శారదా, ఏపీఎం సురేష్ కుమార్, గీతాంజలి, సీసీ అశోక్ ట్రైనర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నేడు తల్లాడ కి రానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు

**ఖమ్మం/మే8(జర్నలిస్ట్ వార్త):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నేడు శు క్రవారం (9వతేదీ) ఖమ్మం జిల్లా తల్లాడ పర్యటనకు రానున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు పిలుపునిచ్చారు.తల్లాడ మాజీ ఏంపీపీ,దివంగత డీసీఏంఏస్ మాజీ ఛైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు గాను హెలికాప్టర్ ద్వారా తల్లాడ మండలం అంజనాపురంకు ఉదయం 9 గంటలకు చేరుకుంటారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రాక సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి అపూర్వ స్వాగతం చెప్పాల్సిందిగా ఎంపీ రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలను కోరారు.ఈ సందర్భంగా అంజనాపురం నుంచి కొత్త మిట్టపల్లి వరకు జరిగే ఊరేగింపు, విగ్రహావిష్కరణ,ఆ తర్వాత సభలో వేలాది సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాల్సిందిగా గులాబీ సైనికులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

## బండారి రాజిరెడ్డి మరణం సబ్బండ వర్గాలకు తీరనిలోటు

**- మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు పత్తి కుమార్**



**ఉప్పల్/మే 8(జర్నలిస్ట్ వార్త):** ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సమాచారం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు పత్తి కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతుని పార్థివ ధేహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ జెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజిరెడ్డి అంటే తనకు మొట్టమొదటి రాజకీయ గురువని అన్నారు. తన వంటి ఎంతోమందికి రాజకీయ ఓనమాలు దిద్దించిన రాజకీయ నాయకుడని కొనియాడారు. ఆయన మృతి సబ్బండ వర్గాల జాతులకు తీరని లోటు అన్నారు. పరామర్శించిన వారిలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవరెడ్డి, మొసలి శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, సద్గుణరావు, సింగం కిరణ్, శ్రీధర్ రెడ్డి, వినోద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ వేడుకలకు హాజరైన మంత్రివర్యులు పొంగులేటి,మువ్వా విజయ్ బాబు




ఖమ్మం/మే8(జర్నలిస్ట్ వార్త): రోటరీనగర్ లో ని పేరం ఉపేందర్ కుమారుడి వివాహ మహోత్సవ వేడుక లు గురువారం నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టీజీ ఐడి సి చైర్మన్ మువ్వా విజయబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి వెంటడీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య , మాజీ ఎమ్మెల్సీ శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ . కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక

**-పాల్గొన్న పార్లమెంటు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.**

**-నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య.**



**బోనకల్/మే8(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశం పార్టీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక గురువారం నిర్వహించగా పార్లమెంటు జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య.పాల్గొన్నారు. వర్క్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే నూతన కమిటీల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని చోప్పకట్లపాలెం, ఆళ్లపాడు గ్రామాలలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెదేపా ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్యలు పాల్గొన్నారు. చొప్పాకట్లపాలెం గ్రామ అధ్యక్షుడిగా ఎసుపోగు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మండేపూడి గోర్కెలతో పాటు 8మంది సభ్యులతో కమిటీని వేయడం జరిగినది.ఆళ్లపాడు గ్రామ అధ్యక్షుడిగా మరీదు బరకయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్లూరు కోటేశ్వరరావు ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ పునర్నిర్మాణానికి కృషి చేయ, వారు సూచించారు

## వధూవరులకు ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదం



**రాయపర్తి/మే8(జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు బక్కతట్ల శేఖర్ యాదవ్ వివాహ వేడుక పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో జరగగా వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,పి ఎసిఎస్ డైరెక్టర్ కుంట రమేష్, మాజీ మండలాధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, బక్కతట్ల సాయిలు, కసర బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు టీ షర్టు పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి/మే8(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మురిపిరాల గ్రామానికి చెందిన హమాలీ కార్మికులకు గురువారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ ల్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి టీ షర్ట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హమాలీ కార్మికులు మాట్లాడుతూ తమకు టీ షర్ట్ లు అందజేసిన శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ అని రెడ్డి యాకుబ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చేగురి మల్లేష్, పార్టీ ముఖ్య నాయకులు బొమ్మెర మహేష్, హమాలీ కార్మికులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**-ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు గుగులోతు అరుణ్ నాయక్**




**రాయపర్తి/మే8(జర్నలిస్ట్ వార్త):**కామ్రేడ్ అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలని చేయాలని సిపిఐ(యూ) జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ అరుణ్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా మచ్చా పూర్ వద్ద ఆసియా ఖండంలో అతి పెద్ద స్మారక స్తూపం వద్ద ఈనెల 12 న అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వేడుకలకు ప్రజలు,ప్రజాతంత్ర వాదులు, మేదావులు, కవులు, కళాకారులు, విద్యార్థి,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ భూస్వామ్య దోపిడీ విధానాలపై అనేక పోరాటాలు చేసిన విప్లవ వేధుడు అని అన్నారు. లక్షలాది భూములను పంచి పేద ప్రజల నివాస స్థలాలను నిర్మాణం చేసిన ఏకైక కమ్యూనిస్టు యోధుడు నర్సంపేట నుంచి ఐదుసార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన పేదల పేన్నిధి ఓంకార్ నేటి తరానికి ఆదర్నియుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కోటియా నాయక్, గుగులోతు రాములు, గణేష్, వీరన్న నాయక్, కృపాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

## మద్యం ప్రియులకు వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరిక

**వరంగల్/మే 8(జర్నలిస్ట్ వార్త):**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మందుబాబులను ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు, మద్యం దుకాణాల ముందు మద్యం సేవించడం, ఆ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురి చేయడం నేరం అన్నారు. పోలీసులకు వచ్చిన ఫిర్యాదుల మేరకు స్పందించిన రంగం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు, రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం, నిర్మాణంలో వున్న భవనాలు, మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనిఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం ఒక్కరోజు పోలీసులను ఆదేశిస్తే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా, హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు, ఘన్‌పూర్ 40, కాజీపేట 24, వర్ధన్నపేట 24, నర్సంపేట 24, వరంగల్ 10 చోప్పున కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం




జరుగుతుందని, మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకూడదు. మద్యం దుకాణా యజమానులు తగు రీతిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలకు సూచించారు.

### కష్టపడ్డ సొమ్ముతో తాగుతున్నాం

ఎవరి కష్టార్జితం వారే ఖర్చు పెట్టుకుని మద్యం సేవిస్తున్నామని కొంతమంది మద్యం ప్రియులు అనుకుంటారు. కానీ నిబంధనలు ఉంటాయన్న విషయం గుర్తించలేకపోతున్నారు. అందువల్లే ఇప్పటివరకు అనేకమంది మద్యం ప్రియులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఇరుక్కున్నారు. మరి కొంతమంది మద్యం సేవించి వివిధ రకాల ప్రమాదాల బారిన పడ్డారు. కొంతమంది గాయాలతో బయటపడ్డారు కానీ మరి కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. మద్యం అలవాటు ఇలా అనేక రకాలుగా సమస్యల్లోకి తీసుకు వెళుతుంది.



### పరిస్థితులు గతం లెక్క కనిపించడం లేదు

కులం చెడినా.. సుఖం దక్కాలనే సామెత ప్రకారం కష్టపడిన డబ్బులతో మద్యం సేవించి, సేదతీరాలనుకునే వారు. పరిస్థితులు గతం లెక్క కనిపించడం లేదు. అనుకూలతను కోల్పోయి, పరిస్థితులు ప్రమాదకరంగా తయారయ్యాయి. గతంలో విశాలమైన రోడ్ల నిర్మాణాలు లేక మునుపు వాహనాల రాకపోకలు అంతంత మాత్రంగానే కనిపించేవి. ఆ సమయంలో పరిస్థితులు ప్రతి ఒక్కరికి సానుకూలంగానే ఉండేవి. ప్రస్తుతం ప్రజల అవసరాల రీత్యా ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా తయారైదని భావించాలి. మద్యం సేవించి, ఇతరుల సహజీవనానికి ఆటం కల్పించడం, ఇతరులకు సమస్యగా మారడం, పోలీసుల అదుపులోకి వెళ్లి కేసుల పాలవడం లేదా ప్రాణాలు కోల్పోయి తమ కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవడం ఏమాత్రం సరికాదు. ఇప్పటికైనా మద్యం కారణంగా జరుగుతున్న నష్టాలను గమనించి సురక్షితమైన జీవనశైలిని అలవర్చుకోవడం మంచి లక్షణమని, మద్యం కారణంగా తమ కుటుంబాల్లో జరిగిన సంఘటనలకు పీడించబడుతున్న బాధిత కుటుంబాలు సూచన చేస్తున్నాయి.

## సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

**-మంత్రుల కు వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్.**





**సత్తుపల్లి/మే8(జర్నలిస్ట్ వార్త):**సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మట్టా రాగమాయి దయానంద్ గురువారం మంత్రుల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఖమ్మం – కలెక్టరేట్ – తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క కి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ కి, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పలు సమస్యలు పై వివరించి, వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ తో కల్లూరు, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ సెంటర్ లు ఏర్పాటు చెయ్యాలి అని కోరినట్లు తెలిపారు. త్వరలో సత్తుపల్లి పట్టణం లో ప్రారంభించనున్న సత్తుపల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా అధికారులు, సహచర ఎమ్మెల్యే లు పాల్గొన్నారు.

# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

## -డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

**-వైద్యంపై సంవత్సరానికి 11 వేల 482 కోట్లు ఖర్చు**

**-11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**

**-90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు**




**ఖమ్మం/మే8(జర్నలిస్ట్ వార్త):మానవ** వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలుతీసుకోవాలని డిప్యూటీ సి.ఎం. భట్టి అన్నారు.గురువారం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.
గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు.
రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ధి కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.
ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.
22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలు అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డీప్యూటి సీఎం తెలిపారు.
రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వైద్యపరంగా ప్రజలు హైదరాబాద్ పై ఆధార పడకుండా ఇక్కడనే సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ బ్యాంకు మంజూరు చేసిన 4 వేల 100 కోట్ల నిధుల నుంచి రీజనల్ క్యాన్సర్ సెంటర్ 37 కోట్లతో వరంగల్ కు, ఆర్గన్ రిట్రివల్ సెంటర్ ఖమ్మం జిల్లాలకు మంజూరు చేయబోతున్నామని అన్నారు. ఎన్.సి.డి. రోగుల సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని, దీనిని అరికట్టెందుకు ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం ప్రాంతంలో వ్యాస్కులర్ యాక్సిస్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని అన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టైం ను 18 నుంచి 14 నిమిషాలకు తగ్గించేందుకు నూతనంగా 213 అంబులెన్స్ ప్రారంభించామని, దీనిని 11 నిమిషాల తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఆదివాసి మండలాల్లో 2 అంబులెన్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మిడ్ వైఫరీ కోర్సులు అందించేందుకు కృషి చేస్తామని, వీటి ద్వారా సి సెక్షన్ డెలీవరి తగ్గుతాయని అన్నారు. పేదల వైద్యం, విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. జీవితంలో సడన్ గా వచ్చే వైద్య ఖర్చుల నుంచి సామాన్యులకు విముక్తి కలిగించేందుకు వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న జనరల్ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నామని, అవసరమైన మేర మానవ వనరులు, పరికరాలు అందుబాటులో ఉంచామని అన్నారు.రాష్ట్రంలో జాతీయ, స్టేట్ రహదారులపై సుమారు 90 ట్రామా సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, బ్లాక్ స్పాట్ లో వద్ద ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరించాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణి%శీ%దర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్

### కొత్త కోర్సులు, సీట్ల పెంపుపై సర్కారుదే తుది నిర్ణయమని తేల్చి చెప్పిన ధర్మాసనం



హైదరాబాద్, **మే8(జర్నలిస్ట్ వార్త):**
కోర్సుల విలీనం, సీట్ల పెంపు విషయంలో పలు ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీట్ల పెంపునకు అనుమతులు నిరాకరిస్తూ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మూడు సార్లుకోర్టును ఆశ్రయించినా ఆయా కళాశాలలకు ఊరట లభించలేదు. కాలేజీలను నియంత్రించే అధికారం ప్రభుత్వానికి ఉందని.. కొత్త కోర్సులు, సీట్ల పెంపు విషయంలో అంతిమ నిర్ణయం సర్కారుదేనని హైకోర్టు స్పష్టం చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి బీటెక్-సీఎసఈ, వివిధ విభాగాల్లో సీట్లు పెంచుకోవడానికి ఏఐసీటీఈ, జేఎన్‌టీయూ అనుమతినిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అనుమతులివ్వడం లేదని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, సీఎంఆర్, ఎంఎల్‌ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ సహా 14 ఇంజనీరింగ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. తామంతా గత ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నామని ఆరోపిస్తూ రాజకీయ కక్షతోనే అనుమతులివ్వడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీంతో పిటిషనర్ల కేసులను ఒక్కొక్కటి ప్రత్యేకంగా పరిశీలించి అనుమతుల విషయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ప్రభుత్వాన్ని ఆదేశించాయి.అయితే సీట్ల పెంపునకు సదరు కాలేజీలకు వనరులు, మౌలిక సదుపాయాలు, అర్హతలు లేవని పేర్కొంటూ ఇప్పటికే రెండు సార్లు ప్రభుత్వం అనుమతులు నిరాకరిస్తూ నిర్ణయించింది. దీంతో పిటిషనర్లయిన కాలేజీలు మూడో రౌండ్ పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 'సర్కారు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అన్ని అంశాలను పరిగణనలోకి అనుమతులను తిరస్కరించింది. గత ప్రభుత్వంతో అనుబంధం ఉన్నందుకే సీట్ల పెంపునకు అనుమతులివ్వడం లేదని పిటిషనర్లు ఆరోపిస్తున్నప్పటికీ దానికి ఆధారాలు లేవు. 'సంగం లక్ష్మీబాయి విద్యాపీఠ్' కేసులో కాలేజీలు, కోర్సులు, సీట్లు విచ్చలవిడిగా పెరిగిపోకుండా నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ నిర్ణయంలో జోక్యానికి నిరాకరిస్తూ పిటిషన్లను కొట్టేస్తున్నాం' అని ధర్మాసనం తీర్పునిచ్చింది.

## భారత్‌లో స్టార్‌లింక్ సేవలు.. కీలక ముందడుగు

**ఎలాన్ మస్క్ స్టార్‌లింక్‌కు భారత టెలికం శాఖ నుంచి 'లెటర్ ఆఫ్ ఇంటెంట్'**

**జాతీయ భద్రతా మార్గదర్శకాలకు స్టార్‌లింక్ అంగీకారం**

**ఇన్-స్పేస్ అనుమతి, స్పెక్ట్రమ్ కేటాయింపు తదుపరి దశలు**

**భారత మంత్రులతో స్టార్‌లింక్ ఉన్నతాధికారుల చర్చలు**

**దేశీయ టెల్కోల నుంచి స్టార్‌లింక్‌తో భాగస్వామ్యానికి ఆసక్తి**




హైదరాబాద్,**మే8(జర్నలిస్ట్ వార్త):**
టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్ భారతదేశంలో తన కార్యకలాపాలు ప్రారంభించే దిశగా కీలక ముందడుగు వేసింది. కేంద్ర టెలికం విభాగం నుంచి 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' అందుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీంతో దేశంలో చౌక ధరలకే వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు మరింత మెరుగయ్యాయి.
శాటిలైట్ కమ్యూనికేషన్ ఆపరేటర్ల కోసం నిర్దేశించిన నూతన జాతీయ భద్రతా మార్గదర్శకాలకు కట్టుబడి ఉంటామని స్టార్‌లింక్ అంగీకరించడంతో ఈ ప్రాథమిక అనుమతి లభించినట్లు తెలుస్తోంది. తప్పనిసరి ఇంటర్‌సెప్షన్, పర్యవేక్షణ వ్యవస్థలు, స్థానిక డేటా సెంటర్ల వినియోగం, మొబైల్ యూజర్ టెర్మినల్స్ లొకేషన్ ట్రాకింగ్, స్థానికీకరణ ఆదేశాలతో సహా పలు కీలక నిబంధనలను టెలికం శాఖ ఇటీవల ప్రకటించింది.
ప్రస్తుతం స్టార్‌లింక్ ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుంచి అనుమతి పొందాల్సి ఉంది. ఇందుకు అవసరమైన పత్రాలను ఇప్పటికే సమర్పించినట్లు సమాచారం. ఇన్-స్పేస్ ఆమోదం లభించిన తర్వాత స్పెక్ట్రమ్ కేటాయింపు ప్రక్రియ మొదలవుతుంది.
గత నెలలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, స్టార్‌లింక్ ఉపాధ్యక్షుడు చాడ్ గిబ్స్, సీనియర్ డైరెక్టర్ ర్యాన్ గుడ్‌నైట్‌లతో కూడిన ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. "స్టార్‌లింక్ అత్యాధునిక సాంకేతిక వేదిక, వారి ప్రస్తుత భాగస్వామ్యాలు, భారతదేశంలో భవిష్యత్ పెట్టుబడి ప్రణాళికలపై చర్చలు జరిగాయి" అని గోయల్ ఈ సమావేశం అనంతరం 'ఎక్స్' లో పేర్కొన్నారు.
దేశీయ టెలికాం దిగ్గజాలైన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి సంస్థలు కూడా భారతదేశంలో శాటిలైట్ టెలికం సేవల ప్రారంభానికి స్టార్‌లింక్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శాటిలైట్ ఇంటర్నెట్ అవసరం ఎంతగానో ఉందని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా గతంలో అభిప్రాయపడ్డారు.
మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ స్టార్‌లింక్‌ను నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించడమే స్టార్‌లింక్ లక్ష్యం. ఈ పరిణామాలతో త్వరలోనే భారత వినియోగదారులకు స్టార్‌లింక్ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశించవచ్చు.

### క్లైమాక్స్‌కు చేరిన ఐపీఎల్ 2025 సీజన్

# నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ బెర్త్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్లేఆఫ్స్ రేస్ ఉత్కంఠభరితంగా మారింది. మే 8, 2025 నాటికి, కొన్ని జట్లు ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించగా, మరికొన్ని జట్లు పోటీలో నిలిచేందుకు చివరి అవకాశాలను ఆశిస్తున్నాయి. క్రింద ప్రతి జట్టు యొక్క ప్రస్తుత స్థితి, ప్లేఆఫ్స్ అర్హత శాతం, మిగిలిన మ్యాచ్‌లు, అవసరమైన విజయాల వివరాలు ఉన్నాయి. ప్రస్థుతం 1వ స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 98.2% ఇక టాప్ 2 ఫినిష్: 73.6% గా ఉంది. మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 11), లక్నో సూపర్ జెయింట్స్ (మే 14), %జం% చెన్నై సూపర్ కింగ్స్ (మే 18) న ఆడనుంది. కాగా ఈ మ్యాచుల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు సరిపోతుంది. 2 విజయాలు టాప్ 2 ఫినిష్ చేయవచ్చు. ప్రస్థుతం 2వ స్థానంలో ఉణ్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్ అర్హత శాతం: 99.1% ఇక టాప్ 2 ఫినిష్: 69.0% గా ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మిగిలిన మ్యాచ్‌లను లక్నో సూపర్ జెయింట్స్ (మే 9), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 13), కోల్కతా నైట్ రైడర్స్ (మే 17) న ఆడనుంది. కాగా ఈ మ్యాచ్ ల్లో 1 విజయం సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళు ంది. 2 విజయాలు ఉంటే టాప్ 2 ఫినిష్‌ను దాదాపుగా నిర్ధారిస్తాయి. ప్రస్థుతం 3వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్లేఆఫ్స్ అర్హత శాతం: 88.0% ఇక టాప్ 2 ఫినిష్: 37.6% గా ఉంది. పంజాబ్ కింగ్స్ మిగిలిన మ్యాచ్‌లను ఢిల్లీ క్యాపిటల్స్ (మే 8), ముంబై ఇండియన్స్ (మే 11), రాజస్థాన్ రాయల్స్ (మే 16) న ఆడనుంది. పంజాబ్ కింగ్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు ఖచ్చితంగా వెళ్తుంది. 1 విజయం బలమైన నెట్ రన్ రేట్ ఉంటే టాప్ 2 ఫినిష్‌కు సహాయపడుతుంది. ప్రస్థుతం 4వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 69.9% ఇక టాప్ 2 ఫినిష్: 13.3% గా ఉంది. ముంబై ఇండియన్స్ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 11), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 15) తో ఆడనుంది. ముంబై ఇండియన్స్ 2 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు దాదాపుగా వెళ్తుంది, టాప్ 2 ఫినిష్‌కు రెండు విజయాలు అవసరం . ప్రస్థుతం 5వ స్థానంలో ఉన్న ఢిల్లీ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 42.6% గా ఉంది. ఇక టాప్ 2 ఫినిష్: 5.2% ఉంది. ఢిల్లీ మిగిలిన మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్ (మే 8), గుజరాత్ టైటాన్స్ (మే 11), ముంబై ఇండియన్స్ (మే 15) తో ఆడనుంది. 3 విజయాలు ప్లేఆఫ్స్ ఆశలను నిలుపుతాయి, ప్రత్యక్ష పోటీదారులపై విజయాలు అవసరం. ప్రస్థుతం 7వ స్థానంలో ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ అర్హత శాతం: 0.7% గా ఉంది. టాప్ 2 ఫినిష్: 0.0% గా ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన మ్యాచ్‌లను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (మే 9), గుజరాత్ టైటాన్స్ (మే 14), సన్‌రైజర్స్ హైదరాబాద్ (మే 18) న ఆడనుంది. లక్నో సూపర్ జెయింట్స్ మిగిలిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించాల్సి ఉంటుంది. అంతే కాదు నెట్ రన్ రేట్‌ను గణనీయంగా మెరుగు పరచాలి.

# వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర

### మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా




చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన కీలక మ్యాచ్ లో ఓడిన బాధలో ఉన్న కోల్ కతా నైట్ రైడర్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై బీసీసీఐ కన్నెర్ర చేసింది. అభ్యంతరకరంగా సిగ్నల్ చేసినందుకుగాను అతడిపై కొరడా ఝుళిపించింది. బుధవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కోల్ కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 179 పరుగులు చేసింది. అజింక్య రహానే కెప్టెన్ ఇన్నింగ్స్ (33 బంతుల్లో 48, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తా చాటాడు. బౌలర్లలో నూర్ అహ్మద్ నాలుగు వికెట్లు తీశాడు. ఛేజింగ్ లో చెన్నై 19.4 ఓవర్లలో 8 వికెట్లకు 183 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసకర ఫిఫ్టీ (25 బంతుల్లో 52, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. వైభవ్ అరోరా కు మూడు వికెట్లు దక్కాయి. అయితే ఈమ్యాచ్ లో బ్రెవిస్ ను ఔట్ చేసిన తరవాత ఇక ఇక్కడి నుంచి వెళ్లిపో అన్నట్లుగా వరుణ్ చేతితో సంజ్ఞ చేశాడు. తాజాగా దీనిపై ఐపీఎల్ యాజమాన్యం కన్నెర్ర చేసింది. ఐపీఎల్ ప్లేయర్ల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించినందుకుగాను అతనికి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అతను పాల్పడిన నేరం ఆర్టికల్ లోని 2.5లోని లెవల్ 1 కిందకి వస్తుందని మ్యాచ్ రిఫరీ నిర్ణయించి, జరిమానా విధించి, ఒక డీ మెరిట్ పాయింట్ కూడా కేటాయించినట్లు పేర్కొంది. రిఫరీ నిర్ణయమే ఫైనల్ అని దీనిపై ఇక వాదోపవాదాలకు అవకాశం లేదని తెలిపింది. మరోవైపు గతేడాది చాంపియన్ గా నిలిచి, ఈ ఏడాది డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన కేకేఆర్ ప్లే ఆఫ్ రేస్ ఎలిమినేషన్ ముంగిట నిలిచింది. ఇప్పటివరకు 12 మ్యాచ్ లు ఆడిన ఆ జట్టు ఐదు విజయాలు, ఒక రద్దుతో కలిపి 11 పాయింట్లతో ఉంది. లీగ్ లో ఇంకా రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ఆడాల్సిన మ్యాచ్ ల విషయానికొస్తే ఈనెల 10న హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ తో అలాగే ఈనెల 17న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో బెంగళూరులో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్ లు గెలవడంతోపాటు మిగతా జట్ల ఫలితాలు కూడా కేకేఆర్ కు అనుకూలంగా రావాల్సి ఉంది. ఏదేమైనా మూడుసార్లు చాంపియన్ గా నిలిచిన కేకేఆర్ ఈసారి మాత్రం ప్లే ఆఫ్స్ కు చేరుకోవడం చాలా కష్టంగా మారింది. ఇక ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్ రైజర్స్ ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ ఆదివారం వరకు ప్లే ఆఫ్ విషయంలో మరింత క్లారిటీ వచ్చే అవకాశముంది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ టాప్ ప్లేస్ లో నిలిచింది.




# శ్రీకాంత్‌కు ఆయుష్ షాక్

తైపీ: భారత యువ షట్లర్లు ఆయుష్ షెట్టి, ఉన్నతి హుడా తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో జోరు కొనసాగిస్తున్నారు. ఈక్రమంలో వారు సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో అడుగు పెట్టారు. గురువారం హోరాహోరీగా జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో 20 ఏళ్ల ఆయుష్ 21-16, 15-21, 21-17తో సీనియర్ ఆటగాడు కిదాంబి శ్రీకాంత్‌కు షాకిచ్చాడు. తొలి రౌండ్‌లో..ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప రన్నరప్ లీ చియాను కంగుతినిపించిన ఆయుష..క్వార్టర్స్‌లో ఏడో సీడ్ బ్రియాన్ యంగ్ (కెనడా)తో అమీతుమీ తేల్చుకుంటాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో ఉన్నతి 21-12, 21-17తో స్థానిక క్రీడాకారిణి లిన్ యున్‌పై నెగ్గింది.




# అర్ధంతరంగా నిలిచె ఐపీఎల్‌పై నీలినీడలు

### ఉద్రిక్తతల నేపథ్యంలో పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ రద్దు

ధర్మశాల: ఐపీఎల్ చరిత్రలోనే ఎన్నడూ చూడని అరుదైన ఘటన ఇది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మ్యాచ్ భద్రతా కారణాల రీత్యా మధ్యలోనే ఆగింది.

గురువారం రాత్రి జమ్మూ, పఠాన్‌కోట్‌లపై పాక్ దాడులకు తెగబడింది. దీంతో ముందు జాగ్రత్తగా ధర్మశాలలో బ్లాక్‌అవుట్ ప్రకటించగా, ఇక్కడే జరుగుతున్న మ్యాచ్‌ను కూడా అర్ధంతరంగా రద్దు చేశారు. వాస్తవానికి పంజాబ్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్లపాటు సజావుగానే సాగింది. ఆ తర్వాత ఒక్కసారిగా స్టేడియంలోని ఓ ఫ్లడ్‌లైట్ ఆఫ్ అయ్యింది. మొదట ఏదైనా సమస్య వచ్చిందేమోనని అంతా భావించారు. కానీ కాసేపటికే మరో రెండు ఫ్లడ్‌లైట్లను ఆపేయడంతో స్టేడియంలో చీకటి నెలకొంది. అప్పటికే ఆటగాళ్లతో పాటు అంపైర్లు కూడా మైదానం వీడారు. అలాగే స్టేడియంలోని ప్రేక్షకులను కూడా బయటికి వెళ్లాల్సిందిగా అధికారులు కోరారు. ఈ క్రమంలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది పర్యవేక్షించారు. మరోవైపు పటిష్ట భద్రత మధ్య ఇరు జట్ల ఆటగాళ్లను స్టేడియం నుంచి హోటళ్లకు తరలించారు.



ఈ మ్యాచ్ ఆగే సమయానికి పంజాబ్ 10.1 ఓవర్లలో 122/1 స్కోరుతో ఉంది. ప్రియాన్ష్ ఆర్య (34 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 70), ప్రభ్‌సిమ్రన్ (28 బంతుల్లో 7 ఫోర్లతో 50 నాటౌట్) అర్ధసెంచరీలు సాధించారు.

ఓపెనర్ల జోరు: వర్షం కారణంగా ఈ మ్యాచ్ గంట ఆలస్యంగా ఆరంభమైంది. అయితే టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటింగ్‌కే మొగ్గు చూపింది. కెప్టెన్ శ్రేయాస్ నిర్ణయాన్ని ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్య వమ్ము చేయలేదు. డీసీ బౌలర్లను చెడుగుడు ఆడేస్తూ పరుగుల వరద పారించారు. ఆర్య ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను ఫోర్లుగా మలచగా.. అటు ప్రభ్ మూడో ఓవర్‌లో మూడు ఫోర్లు రాబట్టాడు. ఇక చమీర ఓవర్‌లో ఆర్య మరింతగా చెలరేగడంతో 6,4,4తో 18 రన్స్ సమకూరాయి. అయితే ఆరో ఓవర్‌లో పేసర్ నటరాజన్ కేవలం నాలుగు పరుగులే ఇచ్చినా అప్పటికే పవర్‌ప్లేలో 69 స్కోరుతో పటిష్టంగా నిలిచింది. ఆ తర్వాత ఆర్య ఓ సిక్సర్‌తో 25 బంతుల్లోనే తన అర్ధసెంచరీని పూర్తి చేశాడు. కుల్దీపను కూడా వదలకుండా తను పదో ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదగా.. ప్రభ్ ఓ ఫోర్‌తో వరుసగా నాలుగో ఫిఫ్టీని పూర్తి చేసుకున్నాడు. పదో ఓవర్‌లోనే స్కోరు 122కి చేరిన వేళ.. పేసర్ నటరాజన్ ఈ ప్రమాదకర జోడీని విడదీశాడు. 11వ ఓవర్‌తో తొలి బంతికే ఆర్యను అవుట్ చేశాడు. ఆ వెంటనే శ్రేయాస్ క్రీజులోకి రావడం.. ఫ్లడ్‌లైట్లను ఆపివేయడం జరిగింది. కాసేపటికే అంపైర్లు, ఆటగాళ్లు మైదానం వీడారు.

**సాంకేతిక కారణమన్న బీసీసీఐ**

బీసీసీఐ మాత్రం స్టేడియం ఉన్న ప్రాంతంలో విద్యుత్ సమస్య కారణంగా ఓ ఫ్లడ్‌లైట్‌లో లోపం తలెత్తిందని, అందుకే మ్యాచ్‌ను రద్దు చేశామని ప్రకటించింది.

**లీగ్ కొనసాగేనా?**

పాకిస్థాన్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఐపీఎల్ కొనసాగింపుపై సందిగ్ధత నెలకొంది. గురువారం ధర్మశాలలో మ్యాచ్ ఇన్నింగ్స్ మధ్యలోనే ఆగిపోవడం పరిస్థితి తీవ్రతను చాటిచెబుతోంది. అలాగే లీగ్‌లో విదేశీ ఆటగాళ్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. వారి భద్రతను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వారు తమ ఆందోళనను బీసీసీఐకి తెలియజేశారు. ఇదే విషయమై బోర్డు అత్యవసరంగా సమావేశమైంది. సరిహద్దులో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. మ్యాచ్‌ల కోసం ఆటగాళ్లంతా వివిధ ప్రాంతాలకు ప్రయాణించడం ఏమేరకు క్షేమకరమనేది బోర్డు ఆలోచిస్తోంది. కొన్ని నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయడంతో సదరు జట్ల ఆటగాళ్లను మ్యాచ్‌ల వేదికలకు తరలించడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. ఈ పరిస్థితుల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడం సబబేనా? అన్న ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. మరి.. బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# కెప్టెన్‌గా కేఎల్ రాహుల్..?

### ఇంగ్లండ్ పర్యటనకు భారత జట్టు ఎంపికపై కసరత్తు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. సింపుల్‌గా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించాడు. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతానని తెలిపాడు. రోహిత్ శర్మ ఆకస్మిక నిర్ణయంతో టీమిండియా తదుపరి టెస్ట్ కెప్టెన్ ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎల్ 2025 సీజన్ అనంతరం టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ఈ సిరీస్‌తోనే ప్రారంభం కానుంది.ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా ఇటీవల టెస్ట్ ఫార్మాట్‌లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయిన టీమిండియా.. ఆస్ట్రేలియా గడ్డపై 1-3తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఈ వైఫల్యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. ఈ వరుస వైఫల్యాల నేపథ్యంలోనే భారత సెలెక్టర్లు టెస్ట్ ఫార్మాట్‌లో కొత్త జట్టును తయారు చేయడంపై ఫోకస్ పెట్టారు.ఓవైపు ఐపీఎల్ 2025 సీజన్ జరుగుతుండగానే మరోవైపు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టును ఎంపిక చేయడంపై సెలెక్టర్లు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తమ ప్రణాళికలను రోహిత్ శర్మకు స్పష్టంగా తెలియజేయడంతోనే అతను రిటైర్మెంట్ ప్రకటించినట్లు అర్థమవుతోంది. మరో వారం రోజుల్లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత టెస్ట్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది.టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌తో పాటు జస్‌ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని లీడర్‌షిప్ గ్రూప్ నుంచి తప్పించే యోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా ఐదు మ్యాచ్‌లకు ఐదు ఆడలేని పరిస్థితి. వర్క్‌లోడ్‌లో భాగంగా అతను రెండు టెస్ట్‌ల వరకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. కాబట్టి శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో ఒకరి టెస్ట్ కెప్టెన్సీ దక్కవచ్చు. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తే కేఎల్ రాహుల్‌కు టెస్ట్ కెప్టెన్సీ దక్కుతుంది.



# చిన్నసినిమాల్లో చాలా పెద్దసినిమా



మల్లేశం, 8 ఏఎం మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ '23' తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. హీరో ప్రియదర్శి, ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ చీఫ్ గెస్ట్ లు గా హాజరైన ఈ వేడుక గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకలో లిరిసిస్ట్ చంద్రబోస్ మాట్లాడుతూ "సృజనాత్మకతకి పెద్దపీట వేసే దర్శకుడు రాజ్. ఈ సినిమాలో మంచి సాహిత్యం రాసే అవకాశం దొరికింది. ఈ సినిమాలో నటించిన నటీనటులంతా చాలా సహజంగా పాత్రలలో ఒదిగిపోయారు. ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించబోతుంది"అని అన్నారు. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ "చాలా గొప్ప సినిమా ఇది. ఇలాంటి గొప్ప ఆలోచన, కథతో ప్రేక్షకులు ముందుకు వస్తున్న రాజ్‌ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది"అని పేర్కొన్నారు. డైరెక్టర్ రాజ్ రాచకొండ మాట్లాడుతూ "చిన్న సినిమాల్లో ఇది చాలా పెద్ద సినిమా. థియేటర్ కోసం చాలా శ్రద్ధ తీసుకుని టెక్నికల్‌గా చాలా ఫోకస్ తో చేసిన సినిమా ఇది. ఇది థియేటర్‌కి పర్ఫెక్ట్ సినిమా. దయచేసి ఈ సినిమాని థియేటర్స్ లో చూడండి"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తన్మై, తేజ, పవన్ రమేష్, ప్రణీత్ పాల్గొన్నారు.

# సుమంత్ కొత్త సినిమా డైరెక్ట్ ఓటీటీలో

సన్నీ సంజయ్ దర్శకత్వంలో సుమంత్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న మూవీ 'అనగనగ'. రాకేష్ రెడ్డి గడ్డం, రుద్ర మాదిరెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమాలో కాజల్ చౌదరి కథానాయికగా కనిపించనుంది.. కాగా, ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను సృష్టించింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్ ని అనౌన్స్ చేశారు. మే 15 నుంచి ఈ సినిమా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానున్నట్టు ప్రకటించారు.




# ప్రెగ్నెన్సీ జర్నీలో ఎన్నో ఛాలెంజెస్



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె ఎంత పెద్ద స్టార్ అనేది అందరికీ తెలిసిందే. బాలీవుడ్ లోని తన సహనటుడు రణ్‌వీర్ సింగ్ ను 2018లో ప్రేమించి పెళ్లి చేసుకున్న దీపికా గతేడాది సెప్టెంబర్ లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రెగ్నెన్సీ టైమ్ లో కొన్నాళ్లు, పాప పుట్టిన తర్వాత కొన్నాళ్ల పాటూ సినిమాలకు దూరంగా ఉన్న దీపికా తిరిగి ఇప్పుడు షూటింగుల్లో పాల్గొనడానికి రెడీ అవుతోంది. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో దీపికా తన ప్రెగ్నెన్సీ జర్నీ గురించి, తల్లిగా మారిన తర్వాత ప్రయాణం గురించి పలు విషయాలను షేర్ చేసుకుంది. కడుపుతో ఉన్నప్పుడు నెలలు నిండేకొద్దీ ఎంతో కష్టమనిపించినట్టు చెప్పిన దీపికా ఆ జర్నీలో ఎన్నో ఛాలెంజెస్‌ను ఎదుర్కొన్నట్టు తెలిపింది. మరీ ముఖ్యంగా నెలలు నిండిన తర్వాత ఎంతో కష్టంగా అనిపించిందని దీపికా వెల్లడించింది. ఆ టైమ్ లో తన ఫ్రెండ్స్, ఫ్యామిలీ తనతోనే ఉండటాన్ని అదృష్టంగా భావించానని చెప్తున్న దీపిక తన కూతురికి పేరు పెట్టే విషయంలో ఎంతో ఆలోచించానని, దాని కోసం ఎంతో రీసెర్చ్ చేశానని, చివరకు దువా అనే పేరుని డిసైడ్ చేసినట్టు దీపికా చెప్పుకొచ్చింది. దువా అంటే అర్థమేంటో తెలియక చాలామంది తనను అడిగారని కూడా దీపికా ఈ సందర్భంగా వెల్లడించింది. దువా అనే పేరుకు అర్థం ప్రార్థన అని చెప్పిన దీపిక తల్లిగా ఓ వైపు కూతురి బాధ్యతల్ని చూసుకుంటూనే నటిగా షూటింగులకు హాజరవడం ఎప్పుడూ సవాలేనని, ప్రస్తుతం తాను మదర్‌హుడ్ ను ఎంజాయ్ చేస్తున్నానని, త్వరలోనే షూటింగుల్లో జాయిన్ అవుతానని చెప్పిన ఆమె, తన కూతురికి తల్లిగా ఉంటూనే షూటింగ్స్ లో పాల్గొంటానని చెప్పింది. అయితే దీపికా ఈ మధ్యన కొత్త సినిమాలేమీ ఒప్పుకోలేదు. ఆమె నుంచి ఆఖరిగా సింగం అగైన్ అనే సినిమా వచ్చింది. ఆ సినిమాలో దీపిక ఎంతో పవర్‌ఫుల్ క్యారెక్టర్ లో కనిపించింది. దీంతో పాటూ గతేడాది ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి 2898ఏడీ సినిమాలో కూడా దీపిక సుమతి అనే ఎంతో శక్తివంతమైన పాత్రలో నటించింది. ప్రస్తుతం కల్కి2 కు సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయి.

# మంచు మనోజ్ 'అత్తరు సాయిబు'?

మంచు మనోజ్ ఒకానొక టైమ్ లో.ఒకేసారి రెండు మూడు ప్రాజెక్టులతో బిజీగా కొనసాగాడు. తనకంటూ ఒక ప్రత్యేకమైన మాస్ ఇమేజ్ కూడా సెట్ చేసుకున్నాడు. కానీ కమర్షియల్ సరైన బిగ్ హిట్ చూడలేదు. ఇక వరుస ఫ్లాప్స్ అనంతరం కొంత కాలం గ్యాప్ తీసుకున్న మనోజ్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో కొత్త సినిమాలతో సర్ ప్రైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల 'భైరవం' సినిమాతో రీఎంట్రీ ఇచ్చిన మనోజ్, 'మిరాయ్'లో విలన్‌గా కనిపించనున్నాడు. అయితే, గతంలో మొదలుపెట్టిన 'వాట్ ద ఫిష్', 'అహం బ్రహ్మాస్మి' సినిమాలు మధ్యలోనే ఆగిపోయాయి, వాటికి సంబంధించిన అప్‌డేట్స్ కూడా రాలేదు. ఇప్పుడు మరో కొత్త సినిమాతో మనోజ్ తన అభిమానులను ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నాడు. మనోజ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 'భైరవం' సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి చేశాడు. ఈ సినిమాలో బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ కూడా నటించారు, ఇది ఒక మినీ మల్టీస్టారర్‌గా రూపొందింది. మనోజ్ మొదట తన అన్న విష్ణు మంచు నటించిన 'కన్నప్ప' సినిమాకు పోటీగా 'భైరవం'ను ఏప్రిల్ 25న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారని టాక్ గట్టిగానే వచ్చింది. 'కన్నప్ప' రిలీజ్ డేట్ ప్రకటించిన వెంటనే 'భైరవం' టీమ్ కూడా అదే రోజున రిలీజ్ చేస్తే హాట్ టాపిక్ గా నిలిచే అవకాశం ఉంటుంది.ఏదేమైనా, 'కన్నప్ప' జూన్ 27కి వాయిదా పడటంతో 'భైరవం' రిలీజ్ కూడా వాయిదా పడింది. ఇప్పుడు మనోజ్ మరో కొత్త సినిమాతో సిద్ధమవుతున్నాడు. '90 ఎం.ఎల్' ఫేమ్ శేఖర్ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రానికి 'అత్తరు సాయిబు' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ టైటిల్ వినగానే ఇది ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే కామెడీ సినిమా అని అర్థమవుతుంది. కొద్ది రోజులుగా కథా చర్చలు జరుగుతున్నాయి, ఇప్పుడు అవి ఓ కొలిక్కి వచ్చాయి.





# రౌడీ జనార్ధన్ 6 నెలలు టార్గెట్..!

విజయ్ దేవరకొండ ప్రస్తుతం కింగ్ డమ్ ని ఈ నెల చివరి కల్లా రిలీజ్ చేసేందుకు కృషి చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత రౌడీ జనార్ధన్ అని రాబోతున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుంది. ఐతే ఈ సినిమాను %AI% టెక్నాలజీని ఉపయోగించి భారీ ప్లానింగ్ తో వస్తున్నారు. రౌడీ జనార్ధన్ సినిమాను దిల్ రాజు ఒక టార్గెట్ పెట్టుకుని మరీ పూర్తి చేసేలా చూస్తున్నారట. సినిమాను 6 నెలల్లో పూర్తి చేసేలా పర్ఫెక్ట్ షెడ్యూల్ ని సిద్ధం చేశారట. ఈమధ్య పాన్ ఇండియా సినిమాలన్నీ కూడా ఏడాదిలో పూర్తి చేయాలని మొదలు పెట్టి రెండేళ్ల దాకా లాగిస్తున్నారు. అంతేకాదు అనుకున్న రిలీజ్ డేట్ కి సినిమాను తీసుకు రావట్లేదు. కానీ దిల్ రాజు మాత్రం రౌడీ జనార్ధన్ విషయంలో అలా కాకుండా ముందు నుంచి జాగ్రత్త పడేలా చూస్తున్నాడు. రౌడీ జనార్ధన్ సినిమా అనౌన్స్ మెంట్ తోనే కత్తి నాదే నెత్తురు నాదే యుద్ధం నాతోనే అంటూ ఒక క్రేజీ పోస్టర్ వదిలారు. ఆల్రెడీ కింగ్ డం తో భారీ అటెంప్ట్ చేస్తున్న విజయ్ దేవరకొండ నెక్స్ట్ రాబోతున్న రౌడీ జనార్ధన్ తో కూడా గట్టి ప్లానింగ్ తోనే వస్తున్నాడని అర్థమవుతుంది. రౌడీ జనార్ధన్ సినిమా కథ కూడా అద్భుతంగా వచ్చిందట. అందుకే సినిమా విషయంలో దిల్ రాజు నో కాంప్రమైజ్ అనేలా ప్లాన్ చేస్తున్నాడట. విజయ్ దేవరకొండ ఈ సినిమా తర్వాత రాహుల్ సంకృత్యన్ డైరెక్షన్ లో కూడా సినిమా లైన్ లో పెట్టాడు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఆ సినిమా పీరియాడికల్ కథతో రాబోతుందని తెలుస్తుంది.

# దానికింకా టైముంది



రీసెంట్ గా టాలీవుడ్ లోని ఇద్దరు హీరోయిన్లు ప్రెగ్నెంట్స్ అనే విషయంపై వార్తల్లో నిలిచారు. వాళ్లే శోభితా ధూళిపాల, లావణ్య త్రిపాఠి. గత కొన్ని రోజులుగా ఆ ఇద్దరి తీరు చూసి అందరూ వాళ్లను ప్రెగ్నెంట్స్ అని భావిస్తూ వచ్చారు. రీసెంట్ గా లావణ్య తాను ప్రెగ్నెంట్ అనే విషయాన్ని కన్ఫర్మ్ చేయగా, ఇప్పుడు ఈ విషయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం తాను వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నానని, తల్లి అయ్యే విషయంలో ఇంకా ఎలాంటి డెసిషన్ తీసుకోలేదని తెలిపింది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న నాగ చైతన్య, శోభిత ధూళిపాల 2024 డిసెంబర్ లో ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. వీరి పెళ్లి అయినప్పటి నుంచి శోభిత ప్రెగ్నెంట్ అనే వార్త నిత్యం పుట్టిస్తూనే ఉన్నారు.' దానికి తోడు రీసెంట్ గా జరిగిన వేవ్స్ సమ్మిట్ కు తన భర్తతో కలిసి చీరలో రావడంతో ఇక బాలీవుడ్ మీడియా శోభిత ప్రెగ్నెంట్ అనే విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ ఎన్నో కథనాలను ప్రచురించింది. ఎప్పుడూ మోడ్రన్ గా కనిపించే శోభిత, తన బేబీ బంప్ ను కవర్ చేయడానికి భిన్నంగా చీరలో వచ్చిందని పలు వార్తలొచ్చాయి. ఈ విషయంలో అటు చైతన్య కానీ, ఇటు శోభిత కానీ మాట్లాడకపోవడంతో శోభిత ప్రెగ్నెన్సీ నిజమే అనుకున్నారంతా. కానీ శోభిత తాజాగా ఈ విషయంలో క్లారిటీ ఇవ్వడంతో ఆ వార్తలకు ఫుల్ స్టాప్ పడింది. శోభిత మాటల్ని బట్టి చూస్తుంటే అక్కినేని వారసులు రావడానికి ఇంకాస్త టైమ్ పట్టనుందని అర్థమవుతుంది.